
గజ్వేల్: ఐవోసీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న టీఎన్జీవో ఉద్యోగులు

గజ్వేల్ అర్బన్: గజ్వేల్‌లో ర్యాలీ చేస్తున్న పారిశుధ్య, అసంఘటిత రంగ కార్మికులు

గజ్వేల్ అర్బన్: గజ్వేల్ దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

హుస్నాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికుల ధర్నా

హక్కుల సాధనకు రోడ్డెక్కిన కార్మికులు

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం కర్షకులు, కార్మికులు సమ్మెకు దిగారు. కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో 'సమ్మె-గ్రామీణ భారత్ బంద్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారులపై ధర్నా నిర్వహించారు. కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోమని హెచ్చరించారు. వ్యాపార సంస్థలను మూసివేయించారు. నిరసన ర్యాలీలు చేపట్టారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు పలు కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. – న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఫిబ్రవరి 16

సిద్దిపేట: పాత బస్టాండ్ వద్ద నిలిచిపోయిన ఆటోలు

దుబ్బాక: మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు భాస్కర్

చేర్యాల: సమ్మెలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

మిరుదొడ్డి: మూసిఉన్న దుకాణ సముదాయాలు

చేర్యాల సీఐని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల సీఐకి బీఆర్ఎస్ నేతల సన్మానం

చేర్యాల, ఫిబ్రవరి 16: చేర్యాల సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనును వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మిఠాయి తినిపించి శుభాకాంక్షలు పలికారు. కార్యక్రమంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య, ఆకునూరు ఎంపీటీసీ సుంకరి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

లద్నూర్ పాలకేంద్రం చైర్మన్‌గా బుచ్చిరెడ్డి


ఎన్నికైన పాల ఉత్పత్తి సహకార సంఘం పాలకవర్గ సభ్యులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 16: మద్దూరు మండలంలోని లద్నూర్ విజయ పాల ఉత్పత్తి సహకార సంఘానికి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన ప్యానల్ ఘన విజయం సాధించింది. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో మొత్తం 150 మంది రైతులు ఓటు హక్కును కల్గి ఉన్నారు. 150 ఓట్లకు 145 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. వజ్జల ధనలక్ష్మి, గుత్తి లక్ష్మి, రాపాక జైపాల్‌రెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, భూషణమైన రాజు, కర్రె రామచంద్రం, దాసరి మేఘనాథ్‌రెడ్డి, దూసకంటి ప్రశాంత్, కర్రె శ్రీనివాస్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి పాలకుర్తి సిద్ధిరాములు ప్రకటించారు. తొమ్మిది మంది డైరెక్టర్లకు ఐదుగురు బీఆర్ఎస్ బలపర్చిన డైరెక్టర్లు గెలిచారు. మెజార్టీ డైరెక్టర్లు చైర్మన్‌గా గ్రామానికి చెందిన రాపాక బుచ్చిరెడ్డిని ఎన్నుకున్నారు. విజయం సాధించిన చైర్మన్, డైరెక్టర్లను మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నంద శ్రీనివాస్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఫిబ్రవరి 16: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కారణజన్ముడని, ఆయనతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఊరూరా ఘనంగా సంబురాలు నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. అభివృద్ధిలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలుచేసి ప్రజారంజకపాలన అందించారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని రైతులు, బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా కోరుకుంటున్నారని, కేసీఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.

రాయపోల్‌ను గజ్వేల్‌లోనే కొనసాగించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ కల్లూరి అనిత

రాయపోల్, ఫిబ్రవవరి 16: రాయపోల్ మండలాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్న దుబ్బాక రెవెన్యూ డివిజన్‌లో కలపవద్దని ప్రజాప్రతినిధులు కోరారు. రాయపోల్ మండలాన్ని ప్రస్తుతం ఉన్నట్లుగానే గజ్వేల్ రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పీటీసీ యాదగిరి, మండల కోఆప్షన్ సభ్యుడు పర్వేజ్‌అహ్మద్‌తో పాటు పలు గ్రామాల ఎంపీటీసీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం ఎంపీపీ అనిత అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశంలో ఎంపీటీసీలు మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని గ్రామాలు గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయని, పది కిలోమీటర్లలోపు ఉన్న మండలాన్ని గజ్వేల్ రెవెన్యూ డివిజన్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబ్బాకలో కలపడాన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటయ్యాయన్నారు. సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి గ్రామల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, అధికారులు పాల్గొన్నారు.

నరసింహరామయ్యకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 16: జగదేవ్‌పూర్ గాంధీగా పేరుగాంచిన మాజీ సర్పంచ్ నరసింహరామయ్య పంతులు 19వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం గ్రామస్తులు ఏఎన్ఆర్ పీపుల్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహం వద్ద కుటుంబసభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ట్రస్టు ప్రతినిధి శశిధర్‌శర్మ మాట్లాడుతూ సుదీర్ఘకాలం సర్పంచ్‌గా పనిచేసిన పంతులు నిరంతరం గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బుద్ద వెంకటయ్య, కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పేర్ల శ్రీనివాస్, నరసింహారెడ్డి, ఏఎన్ఆర్ పీపుల్స్ ట్రస్టు సభ్యులు వంశీదర్, శశిధర్, శ్రీధర్, గిరిధర్ పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

కొమురవెల్లి, ఫిబ్రవరి 16: మండలంలోని ఐనాపూర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో 33వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి ఎంపికలకు నిర్వహించిన శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చేలా క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు రాము శిక్షణ ఇచ్చారన్నారు. శనివారం నల్గొండ జిల్లాలోని మండారెడ్డిగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, కబడ్డీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఐనాపూర్, రసూలాబాద్ తాజా మాజీ సర్పంచ్‌లు చెరుకు రమణారెడ్డి, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

వసతిగృహంలో సౌకర్యాలపై ఆరా

విద్యార్థులతో మాట్లాడుతున్న కవిత

చేర్యాల, ఫిబ్రవరి 16: పట్టణంలోని ఎస్సీ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి(డీఎస్‌సీడీవో) సీహెచ్ కవిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, వారికి రోజువారీగా అందజేస్తున్న టిఫిన్, భోజనం, స్నాక్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై వార్డెన్‌కు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతులు, సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నలక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రాజు, వసతిగృహ సంక్షేమాధికారి రాజయ్య ఉన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

సిద్దిపేటరూరల్, ఫిబ్రవరి 16: సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్ కస్తూర్బా విద్యాలయంలో శుక్రవారం మహిళల రక్షణ, మూఢ నమ్మకాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి మాట్లాడుతూ మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మూఢనమ్మకాలతో గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనారోగ్య సమస్య ఉంటే దవాఖానకు వెళ్లాలని సూచించారు. మంత్రాల నెపంతో అనుమానించడం మానుకోవాలన్నారు. ఈ సందర్భంగా నరేశ్ నిర్వహించిన మెజీషియన్ కార్యక్రమం అందరిని ఆలోచింపజేసింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

మల్లన్న ఆదాయం రూ.1.15 కోట్లు

చేర్యాల, ఫిబ్రవరి 16: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 21 రోజుల్లో స్వామి వారి హుండీల ఆదాయం రూ.1,15,59,209 సమకూరింది. ఆలయ హుండీలను మహామండపంలో ఆలయ ఈవో ఎ.బాలజీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్ పర్యవేక్షణలో దేవాదాయశాఖ సిద్దిపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో శుక్రవారం లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 23 హుండీలను ఆలయ అర్చకులు, ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బంది, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరామ కృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు 230 మందితో లెక్కించారు. తాజా లెక్కింపులో రూ.1,15,59,209 నగదుతోపాటు 115 గ్రాములు మిశ్రమ బంగారం, 10 కిలోల 100 గ్రాముల మిశ్రమ వెండి, 20 క్వింటాళ్ల బియ్యం, 15 విదేశీ కరెన్సీ లభించింది. కాగా, జనవరి 25న నిర్వహించిన హుండీల లెక్కింపులో రూ.1,39,77,230 ఆదాయం సమకూరింది. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో విలేకరులతో మాట్లాడుతూ 21 రోజుల్లో రూ. 1,15,59,209 వచ్చిందన్నారు. ఆలయంలోని 23 హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక ఏపీజీవీబీలో జమ చేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకుడు నీల శేఖర్, ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ సైకిళ్లు దగ్ధం

కుకునూర్‌పల్లి, ఫిబ్రవరి 16: దివ్యాంగుల ఎలక్ట్రికల్ సైకిళ్లతో వెళ్తున్న టాటా ఏసీ వాహనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో అందులోని ఎలక్ట్రికల్ సైకిళ్లు కాలిపోయిన ఘటన శుక్రవారం లకుడారం రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి మంచిర్యాల కలెక్టరేట్‌కు టాటాఏసీ వాహనంలో 10 ఎలక్ట్రికల్ సైకిళ్లను తీసుకెళ్తున్నారు. బ్యాటరీ పేలడంతో అందులో మంటలు వ్యాపించి ఆరు సైకిళ్లు పూర్తిగా కాలిపోయాయి.

ఘర్షణలో కార్మికుడి మృతి

దుబ్బాక, ఫిబ్రవరి 16: దుబ్బాక మండలంలో ఇద్దరు బోర్‌వెల్ కార్మికుల మధ్య ఘర్షణ జరిగి ఒకరు మృతిచెందారు. దుబ్బాక ఎస్ఐ గంగారాజు కథనం ప్రకారం.. 11న అప్పనపల్లి శివారులో దేవరాజు పొలంలో సిద్దిపేటకు చెందిన రాజరాజేశ్వర బోర్‌వెల్స్ వారు బోరు వేసేందుకు వచ్చారు. బోరుబండిపై పనిచేస్తున్న కార్మికుల్లో కొత్తగూడేనికి చెందిన మాడివి పాండు (19), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సునీల్ మధ్య గొడవ జరిగింది. మాటామాటా పెరగడంతో సునీల్ పారతో పాండు తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మిగితా కార్మికులు పాండును 108లో సిద్దిపేట జిల్లా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి పాండు గురువారం రాత్రి మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్యపై అనుమానాలు

కేసు నమోదు.. మృతదేహానికి పోస్ట్‌మార్టం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 16: మండలంలోని అంతాయగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తీగుల్ల సత్యం సోదరుడు తీగుల్ల యాదగరి(33) గతనెల 30న పాయిజన్ తీసుకొని మృతిచెందాడు. కుటుంబీకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో క్రైస్తవ ఆచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. పది రోజులుగా యాదగిరిపై హత్యాయత్నం జరిగిందని గ్రామంలో పుకార్లు రావడంతో యాదగిరి భార్య భాగ్యలక్ష్మి తన భర్తను ఎవరో కావాలనే చంపారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం గ్రామంలో యాదగరి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్ట్‌మార్టం రిపోర్టు ఆధారంగా వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎస్ఐ చంద్రమోహన్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 16: సిద్దిపేటలో ఈ నెల 10న నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి జడ్పీ పాఠశాలలకు చెందిన విద్యార్థిని బోయిని వెన్నెల రాష్ట్ర స్థాయికి ఎంపికైందని పీఈటీ వెంటకట్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు సూర్యాపేట జిల్లాలోని మల్లారెడ్డి గూడెంలో నిర్వహించే 33వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో వెన్నెల పాల్గొంటుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పలువురు అభినందించారు.

గజ్వేల్ తహసీల్దార్‌గా శ్రీనివాస్

గజ్వేల్అర్బన్, ఫిబ్రవరి 16: గజ్వేల్ తహసీల్దార్‌గా చల్లా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన బాలరాజు కొండపాకకు బదిలీకాగా, కొండపాకలో విధులు నిర్వహించిన చల్లా శ్రీనివాస్ గజ్వేల్‌కు బదిలీపై వచ్చారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 16: సిద్దిపేట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్ టాలెంట్ పోటీలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లో ఏకకాలంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 12,500 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. అనంతరం పాఠశాల వారీగా విజేతలకు సర్టిఫికెట్లను, నగదు బహుమతులను అలయన్స్ క్లబ్ ప్రతినిధి ఆత్మ రాములు, వనజ అందజేశారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా విద్యాశాఖధికారి శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్, ఫిబ్రవరి 16: 'పది' పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మంతూర్, అనాజీపూర్, రాయపోల్, రాంసాగర్, రామారంతో పాటు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో మాట్లాడారు. మధ్యహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు. పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి రాయపోల్ మండలాన్ని జిల్లాలో ఆదర్శంగా నిలపాలని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలకు 82 కేంద్రాలను ఏర్పాటు చేశామని, సుమారు 13 వేలకు పైగా విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి విద్యాధికారి నర్సమ్మ, మండల నోడల్ అధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, సీఆర్పీలు కుమార్, స్వామిగౌడ్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

సిద్దిపేట: కోమటిచెరువు కట్టపై సూర్య నమస్కారాలు చేస్తున్న దృశ్యం

సిద్దిపేట టౌన్: రథంపై స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా రథసప్తమి వేడుకలు

సిద్దిపేట, ఫిబ్రవరి 16: రథసప్తమిని పురస్కరించుకొని సిద్దిపేట కోమటిచెరువుపై వ్యాస మహర్షి యోగా సొసైటీ, సిద్దిపేట యోగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ యోగా గురువులు తోట సతీశ్, సంధ్య ఆధ్వర్యంలో పిల్లలు, పెద్దలు పాల్గొని సూర్య శ్లోకాలతో లయబద్ధంగా సూర్య నమస్కారాలు చేశారు. యోగా సాధకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సంఘ ప్రతినిధి అంజయ్య, ప్రోగ్రాం కన్వీనర్ రాజమల్లయ్య, కోకన్వీనర్ లింగమూర్తి, యూటీఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, భారత్ స్వాభిమాన్ పతంజలి సమితి జిల్లా అధ్యక్షుడు రంగాచారి, కౌన్సిలర్ వడ్లకొండ సాయి, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట వేంకటేశ్వర ఆలయంలో..

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 16: సిద్దిపేట మోహినీపుర వేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి సూర్యనారాయణ స్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని రథంపై పురవీధుల్లో ఊరేగించారు. అలాగే.. పతంజలి యోగా యువ భారత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు స్థానిక శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పతంజలి యోగా జిల్లా అధ్యక్షుడు పెద్ది మనోహర్, రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధి కత్తుల బాపురెడ్డి ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పతంజలి యోగా జిల్లా అధ్యక్షుడు పెద్ది మనోహర్ మాట్లాడుతూ జీవ కోటికి సూర్య భగవానుడు ప్రత్యక్ష దైవమన్నారు. కార్యక్రమంలో అశోక్, డాక్టర్ కృష్ణమూర్తి, రాజమణి, భాస్కర్, శ్రీనివాస చారి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో మినరల్ వాటర్‌ప్లాంట్

చేర్యాల, ఫిబ్రవరి 16: మండలంలోని ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం, పద్మ దంపతులు తమ కుమార్తె సుష్మస్వరాజ్ పుట్టిన రోజు సందర్భంగా సొంత ఖర్చులతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకరి శ్రీధర్‌గౌడ్, హెచ్ఎం ఐలయ్య, పీఎస్ హెచ్ఎం సులోచన, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కోతిదాసు, ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భారత సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 16: భారత సంస్కృతీసంప్రదాయాలు గొప్పవని ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు అర్జున్‌రావు అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో 'మన ఊరు – మన చరిత్ర' అంశంపై శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రాచీనకాలంలో చరిత్రకారులు ఆచార్య సంప్రదాయాలకు విలువనిస్తూ రచనలు రాసేవారన్నారు. కార్యక్రమంలో చరిత్ర విభాగం అధిపతి కొలిపాక శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సుదర్శనం, కొండల్‌రెడ్డి, భిక్షపతి, గణేశ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.